


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
గురువారం
04-12-2025
పేజీలు: 02

# దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించిన సీఎం చంద్రబాబు

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి 'ఇంద్రధనస్సు' పేరుతో 7 వరాలను ప్రకటించారు. దీంతో పాటు ఇటీవల అంధ మహిళల ప్రపంచ కప్ క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులకు భారీ నజరానాలు ప్రకటించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, అంధ మహిళల క్రికెట్ జట్టు సభ్యులు కరుణ కుమారి, దీపిక దేశం గర్వపడేలా రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కరుణ కుమారికి రూ.15 లక్షల నగదు, ఇంటి నిర్మాణానికి సాయం అందిస్తామని ప్రకటించారు. మరో క్రీడాకారిణి దీపికకు రూ.10 లక్షల ప్రోత్సాహకం, ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. వారి కోచ్ అజయ్ కుమార్ రెడ్డికి రూ.2.50 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఇదే వేదికపై ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున అంధ మహిళల క్రికెట్ జట్టుకు రూ.10 లక్షల చెక్కును, గొట్టిపాటి హర్షవర్ధన్, ఏసీఏ తరపున కరుణకుమారికి మరో రూ.10 లక్షల చెక్కును సీఎం అందజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు దివ్యాంగులకు 7 వరాలను ప్రకటించారు. మహిళల మాదిరిగానే దివ్యాంగులకూ ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేయడం, అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు, ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టులలో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు వంటి కీలక హామీలు ఇచ్చారు.దివ్యాంగులు బలహీనులు కాదని, విభిన్న ప్రతిభావంతులని సీఎం అన్నారు. పట్టుదలకు వారు చిరునామా అని కొనియాడారు. దివ్యాంగుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు నిదర్శనమే రూ.6వేల పింఛను అని గుర్తుచేశారు. గత ప్రభుత్వం దివ్యాంగులను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అనంతరం పలువురు దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.





## ఆర్‌బీఐ నుంచి గుడ్‌న్యూస్..?

దేశ ప్రజలకు ఆర్బీఐ నుంచి మరో గుడ్‌న్యూస్ వచ్చేందుకు రంగం సిద్ధమైంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఈ సమావేశాలు జరగనుండగా.. రెపో రేటు తగ్గింపుపై ఈ మీటింగ్‌లో నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. ద్రవ్యోల్బణం తగ్గుతుండటం, జీడీపీ వృద్ధి చెందిన క్రమంలో రెపో రేటు తగ్గించవచ్చని తెలుస్తోంది. ఇదే జరిగితే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు శుభవార్తగా చెప్పవచ్చు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంక్ లోన్ తీసుకున్నవారికి ఈఎంఐల భారం తగ్గుతుంది. దీని వల్ల చెల్లించాల్సిన వడ్డీ కూడా తగ్గుతుంది. రేటింగ్ సంస్థ కేర్‌ఎడ్జ్ అంచనా ప్రకారం.. ఆర్బీఐ రెపో రేటను పావు శాతం తగ్గించవచ్చని స్పష్టం చేసింది. జీడీపీ వృద్ధి చెందటంతో పాటు ద్రవ్యోల్బణం తగ్గదలే దీనికి కారణంగా చెబుతోంది. మూడు రోజుల సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ఈ నెల 5న ఆర్బీఐ ప్రకటించనుంది. ఈ నిర్ణయాల్లో రెపో రేటు తగ్గింపు ఉండొచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం రెపో రేటు 5.5 శాతంగా ఉండగా.. పావు శాతం తగ్గించవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి.



## ప్రముఖ నిర్మాత ఏవీఎం శరవణన్ ఇక లేరు..

తమిళ సినీ పరిశ్రమకు నిలువెత్తు చరిత్రగా నిలిచిన ఏవీయం ప్రొడక్షన్స్ స్థాపకుడు ఏ.వి. మేయప్ప చెట్టియార్ తరువాత ఆ సంస్థ బాధ్యతలు చేపట్టి దాని ప్రతిష్టను కొనసాగించిన ప్రముఖ నిర్మాత ఏవీఎం సరవణన్ 86 ఏళ్ల వయసులో కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు కొంతకాలంగా చికిత్స అందుతున్నప్పటికీ, ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తమిళ సినీ పరిశ్రమను తీవ్ర విషాదంలో ముంచేసింది. 1945లో ఏ.వి. మేయప్ప చెట్టియార్ స్థాపించిన ఏవీయం ప్రొడక్షన్స్, దశాబ్దాల పాటు సౌత్ ఇండియన్ సినిమాలలో అగ్రగామిగా నిలిచింది. శివాజీ గణేశన్, ఎంజీఆర్, రజినీకాంత్, కమల్ హాసన్, విజయకాంత్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ హీరోలతో అనేక బ్లాక్‌బస్టర్ సినిమాలను నిర్మించింది. ఏవీయం బ్యానర్‌లో సినిమా చేయడం అనేది ప్రతి నటుడికి ఒక డ్రీమ్‌గా ఉండేది.

## విద్యార్థుల ఆహారంలో చేపల మాంసం..
## తెలంగాణలో ఆరోగ్యకరమైన మలుపు!

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల ఆహార రుణాన్ని పూర్తి చేయడానికి ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెడుతోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లు మరియు క్రీడా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేపల కూరను వారానికి ఒకసారి వడ్డించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ పథకం విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అధికారులు చెబుతున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ కార్యక్రమం అమలులోకి వస్తుందని అధికారిక సమాచారం. ఈ చర్య ఆహార వైవిధ్యాన్ని పెంచి, పోషకాహార లోపాలను తగ్గించడానికి సహాయపడుతుంది.

మత్స్య వ్యవసాయ శాఖ ఈ పథకానికి సిద్ధంగా ఉండేందుకు ఇప్పటికే చేపల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 కోట్ల చేపపిల్లలను చెరువులు, కాలువల్లో విడుదల చేసి, మత్స్య సంపదను విస్తరించారు. ఈ చేపపిల్లలు పెరిగి, మంచి ఫలను ఇవ్వడానికి అనుకూల వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యం. ఫలితంగా, చేపల లభ్యత పెరిగి, స్థానిక మత్స్యకారులకు కూడా ఆదాయం పెరుగుతుందని శాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ



ప్రయత్నాలు రాష్ట్ర మత్స్య ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. పథకం అమలు కోసం ప్రభుత్వం వివరణాత్మక ప్రణాళికలను రూపొందించింది. చేపల ఉత్పత్తి స్థిరంగా పెరిగినప్పుడు, వాటిని సేకరించి, హాస్టళ్లకు సరఫరా చేయడానికి సరళమైన విధానాన్ని సిద్ధం చేశారు. హాస్టల్ అంగణాల్లో చేపల కూరను వండడానికి అవసరమైన పరికరాలు మరియు శిక్షణలు కూడా కల్పించబడతాయి. ఈ ప్రక్రియలో స్థానిక మహిళా సమూహాలు మరియు మత్స్యకారులు పాల్గొని, ఆర్థిక శక్తి పొందుతారు. అలాగే, ఆహార భద్రతా మార్గదర్శకాలను పాటించి, నాణ్యమైన ఆహారాన్ని అందించడంపై దృష్టి సారించారు. ఈ పథకం విద్యార్థులకు మాత్రమే కాకుండా, రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థకు మొత్తంగా ప్రయోజనకరంగా ఉంటుంది. చేపలు ప్రోటీన్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా కలిగి ఉంటాయి, ఇవి మెదడు అభివృద్ధి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరి సహకారాన్ని కోరుకుంటోంది. భవిష్యత్తులో ఇలాంటి పథకాలు మరిన్ని ఆహార విధానాలకు మార్గదర్శకంగా మారతాయని నిపుణులు అంచనా. ఈ చిన్న మార్పు విద్యార్థుల జీవితాల్లో పెద్ద తేడా తీసుకురావచ్చు.



విజయవాడలో 'హైడ్రా' తరహా కూల్చివేతలు..

## ఒకేసారి 42 భవనాలు..

విజయవాడ భవానీపురంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇళ్ల కూల్చివేతపై బాధితుల ఆందోళన కొనసాగుతున్నారు. 42 ఇళ్లను అన్యాయంగా కూల్చివేశారంటూ బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు అస్వస్థతకు గురి కాగా.. వారి పరిస్థితి విషమించడంతో ఆస్పత్రికి తరలించారు. ఆ ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యుల ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల కూల్చివేతతో ప్లాట్ల యజమానుల్లో భయం నెలకొంది. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలంటున్నారు బాధితులు. నిన్న రాత్రి చంద్రబాబు, లోకేష్‌ను కలిసేందుకు బాధితుల యత్నించగా.. అనుమతి తీసుకుని రావాలని వెనక్కి పంపించారు పోలీసులు. ఇవాళ సీఎం చంద్రబాబును బాధితులు కలిసే అవకాశం ఉంది.



## శ్వాస తీసుకోలేడు.. అన్నం తినలేడు..
## ఏడాది గడిచినా దయనీయ స్థితిలోనే శ్రీతేజ్

పుష్ప-2 సినిమా.. నిర్మాతలకు కాసుల పంట పండించి ఉండొచ్చు. అల్లు అర్జున్‌ను పాన్ ఇండియా స్టార్‌గా మరో మెట్టు ఎక్కించి ఉండొచ్చు. కానీ, ఒక కుటుంబానికి మాత్రం జీవిత కాలపు పీడ కలను మిగిల్చింది. రెండు తెలుగు రాష్ట్రాలను తీవ్రంగా కలవర పెట్టిన ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ దుర్ఘటన జరిగి బుధవారంతో ఏడాది అవుతోంది. అమ్మ, నాన్న, చెల్లితో కలిసి తన అభిమాన నటుడి సినిమా చూడడానికి వెళ్లిన పదేళ్ల శ్రీతేజ్... తొక్కిసలాటలో తల్లిని కోల్పోయాడు. అదే ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్.. తన తల్లి ఇక లేదన్న సంగతి కూడా గుర్తించలేని స్థితిలో మంచంమీద నిశ్చేష్టంగా పడి ఉంటున్నాడు. ప్రమాదం జరిగి




ఏడాది అవుతున్నా.. ఇంకా ఆ కుటుంబం కోలుకోకపోగా మరింత దుఃఖంలో కూరుకుపోయింది. ఆస్పత్రి నుంచి శ్రీతేజ్ ఆరు నెలల కిందట డిశ్చార్జి అయ్యాడు కానీ, అతని ఇల్లే ఇప్పుడు దవాఖానాగా మారింది. తండ్రే నర్సు అయి నిరంతరం సపర్యలు చేస్తున్నారు. శ్రీతేజ్ తనంతట తానుగా అన్నం తినలేడు. అందుకే కడుపులోకి నేరుగా ద్రవాహారాన్ని పంపించేందుకు గ్యాస్ట్రోస్టోమీ పైపు అమర్చారు. శ్వాసకూడా తీసుకోలేడు. దాంతో గాలి నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లడానికి మెడ ముందు భాగంలో రంధ్రం చేసి ట్రాకియోస్టోమీ ట్యూబ్ పెట్టారు. దీంతో శ్రీతేజ్ ఒంటినిండా ట్యూబులతో పొత్తిళ్లలో పసిబిడ్డలా ఉలుకూ పలుకూ లేకుండా పడి ఉంటున్నాడు.

## పాతబస్తీలో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణహత్య

నగరంలోని పాతబస్తీలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. రెయిన్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి కత్తి పోట్లతో పడి ఉన్నట్లు పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు బాధితుడిని హుటాహుటిన సంతోష్‌నగర్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు పాతబస్తీ రెయిన్ బజార్‌కు చెందిన మహమ్మద్ జునైద్ (30) గా గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన జునైద్‌ను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణారహితంగా కత్తులతో పొడిచారని.. తీవ్రంగా గాయపడిన జువైద్‌ను ఆస్పత్రికి తరలించగా.. పరిస్థితి విషమించి



మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అనంతరం జునైద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ హత్యకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అయితే నిందితులు, బాధితుడు ఇద్దరూ కూడా బంధువులే అని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మిర్చౌక్ శ్యామ్ సుందర్ తెలిపారు. జువైద్‌ను ఎందుకు హత్య చేశారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు.

## అనిఖా హాట్ లుక్స్

చిన్న వయసులోనే ఆమె ఫేక్ వీడియోలు, ఫోటోలను నెట్టింట వైరల్ చేశారు. ఇండస్ట్రీలో ఎదగాలనుకున్న ఆమె కోరికలను తొక్కేయాలని అనుకున్నారు. కానీ ఆమె వాటిని అధిగమించి ఇప్పుడు హీరోయిన్ గా బిజీ అయ్యింది. ఆమె మరెవరో కాదు చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించి.. ఇప్పుడు హీరోయిన్ గా దూసుకుపోతున్న అనిఖా సురేంద్రన్. ఈ చిన్నది అజిత్ సినిమాలతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి క్రేజ్ తెచ్చుకుంది.ఆతర్వాత హీరోయిన్ గా మారింది. ఈ ముద్దుగుమ్మ 16 ఏళ్లకే వీడియోలు, ఫోటోలు లీక్ అంటూ కొన్ని ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. కానీ అవి ఫేక్ అని తేలిపోయింది. ఇక 18 ఏళ్ల వయసులో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తుంది. తెలుగులో ఈ అమ్మడు బుట్టబొమ్మ అనే సినిమా చేసింది. ఇప్పుడు ఈ చిన్నది తెలుగు, తమిళ్ లో బిజీ హీరోయిన్ గా మారిపోయింది.

సూర్య www.suryaa.com
EVENING EDITION 4PM

# కాజల్ హాట్ లుక్స్

కాజల్ అగర్వాల్ ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలు దాటింది. 2004లో ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైంది కాజల్. ఆ తర్వాత మూడేళ్లు గ్యాప్ తీసుకొని 2007లో లక్ష్మి కళ్యాణం చిత్రంతో తెలుగు ఆడియన్స్‌ని పలకరించింది. ఆ తర్వాత చేసిన చందమామ సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఇక మగధీర చిత్రంతో కాజల్ కెరీర్ మారిపోయింది. అప్పటి నుంచి ఇటు తెలుగుతో సహా సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ అయిపోయింది చందమామ.పెళ్లి తర్వాత కాజల్ అగర్వాల్ జోరు కాస్త తగ్గింది. ముఖ్యంగా స్టార్ హీరోల పక్కన కాజల్‌కి ఛాన్సులు తగ్గాయి. అయితే హీరోయిన్‌గా కాకుండా కీలకపాత్రల్లో కాజల్ కనిపిస్తుంది. భగవంత్ కేసరి, కన్నప్ప, సికందర్ ఇలా పలు చిత్రాల్లో కీ రోల్స్ చేసింది. ప్రస్తుతం కెరీర్‌తో పాటు ఫ్యామిలీకి కూడా ఇంపార్టెన్స్ ఇస్తుంది కాదల్. బిడ్డ పుట్టిన తర్వాత ఫ్యామిలీతో కలిసి వెకేషన్ అంటూ ఫుల్ చిల్ అవుతుంది. తాజాగా మాల్దీవుల్లో కాజల్ అగర్వాల్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలని షేర్ చేసింది. ఈ ఫొటో ల్లో కాజల్ అం దాలు చూసి చంద మామ ఈజ్ బ్యాక్ అం టూ కామెంట్లు పెడుతున్నారు.



# సర్పంచి సింహాసనం అమ్మకం.. 75 లక్షలతో గ్రామ దేవత్వం రానుందా?




తెలంగాణలోని సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఒక చిన్న గ్రామంలో జరిగిన అసాధారణ సంఘటన ప్రజల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. గ్రామ పంచాయతీ సర్పంచి పదవిని బహిరంగంగా వేలం వేసిన ఈ ఘటన, లోకల్ రాజకీయాల్లో కొత్త మలుపును తెచ్చిపెట్టింది. సాధారణంగా ఎన్నికల ద్వారా నిర్ణయించబడే ఈ పదవి, ఈసారి డబ్బు ఆధారంగా కేటాయించబడటం విషయంలో గ్రామస్థులు ఏకగ్రీవంగా ముందుకు వచ్చారు. ఈ ప్రక్రియలో ముగ్గురు ఆసక్తిగల వ్యక్తులు పాల్గొని, గ్రామ అభివృద్ధికి భారీ మొత్తంలో దానం చేసేందుకు పోటీ పడ్డారు. ఈ సంఘటన గ్రామీణ పాలిటిక్స్‌లో డబ్బు శక్తి ఎలా పనిచేస్తుందో చూపించింది.

పోటీలో మొదటి వ్యక్తి రూ.30 లక్షలు అందించేందుకు ముందుకు వచ్చాడు, ఇది గ్రామస్థుల్లో మొదటి ఉత్తేజాన్ని సృష్టించింది. కానీ రెండవ వ్యక్తి దాన్ని మించి రూ.50 లక్షల బిడ్‌తో రంగంలోకి దిగాడు, ఇది వాతావరణాన్ని మరింత ఉర్బరంగా మార్చింది. చివరికి మూడవ వ్యక్తి రూ.75 లక్షలు ఇవ్వాలని ప్రకటించడంతో, అదే అత్యధిక మొత్తంగా నిర్ణయమైంది. ఈ ముగ్గురు అందరూ గ్రామానికి చేరువైన వ్యక్తులే కావడం విశేషం, వారి మధ్య పోటీ గ్రామ అభివృద్ధికి మేలు చేస్తుందని భావిస్తున్నారు. ఈ బిడింగ్ ప్రక్రియ అన్ని అర్హతలు పరిశీలించిన తర్వాత జరిగిందని, ఎవరైనా అన్యాయమనుకుంటే పోటీ చేయవచ్చని గ్రామ నాయకులు స్పష్టం చేశారు.

ఈ భారీ మొత్తం ద్వారా సేకరించిన డబ్బును గ్రామస్థులు దుర్గమ్మ గుడి నిర్మాణానికి ఉపయోగించాలని నిర్ణయించారు. గ్రామంలో దీర్ఘకాలం నుంచి దుర్గమ్మ ఆలయం లేకపోవడం వల్ల, ఈ పదవి వేలం ద్వారా వచ్చిన ఆస్తి గ్రామ భక్తులకు ఆనందాన్ని అందిస్తుందని అందరూ ఆశిస్తున్నారు. గుడి నిర్మాణం పూర్తయితే, గ్రామంలో పండుగలు మరింత ఘాటుగా జరుగుతాయని, ఇది సామాజిక ఐక్యతకు కూడా దోహదపడుతుందని గ్రామీణులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు అదనంగా గ్రామంలో ఇతర మౌలిక సదుపాయాలకు కూడా కొంత డబ్బు కేటాయించాలని కొందరు సూచనలు చేశారు. ఇలా డబ్బు ద్వారా గ్రామ అభివృద్ధి సాధించడం కొత్త మోడల్‌గా మారవచ్చని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు.

గ్రామస్థులు ఈ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, స్వచ్ఛంద ఓటింగ్ ద్వారా నిర్వహించామని స్పష్టం చేశారు. అర్హతలు కలిగిన ఎవరైనా ఎన్నికల్లో పాల్గొనవచ్చని, ప్రజలు తమ ఇష్టానుసారం ఓట్లు వేసి సర్పంచిని ఎన్నుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ విధంగా జరిగిన ఈ ఘటన గ్రామీణ ప్రజాస్వామ్యానికి ఒక కొత్త ఆకారాన్ని ఇచ్చిందని, అయితే దీనిపై చట్టపరమైన పరిశీలన అవసరమని కొందరు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి పద్ధతులు గ్రామాల్లో విస్తరించవచ్చని, కానీ న్యాయం, పారదర్శకత ముఖ్యమని గ్రామ నాయకులు హెచ్చరించారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమై, గ్రామీణ అభివృద్ధి మార్గాల్లో కొత్త చర్చలకు దారితీసింది.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ కీలక లేఖ



మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు. అలాగే ఘటనా స్థలంలో దొరికిన డైరీలోని సమాచారం ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు తనిఖీలు చేసి దాదాపు 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

# ఎన్నికల డ్రమ్‌బీట్స్‌లో చట్టభంగం.. డీజే ప్రచారానికి కేసు ఫైర్!



ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలానికి చెందిన చిమ్మపూడి గ్రామంలో ఎన్నికల ఉత్సాహం ఒక్కసారిగా చట్టవిరుద్ధ రంగులు చూపించింది. బుధవారం రాత్రి, గ్రామ ప్రజల మధ్య డీజే సంగీతం గుండెలు కదిలించినప్పుడు, అది ప్రచార కార్యక్రమంగా మారి నియమాలను ఛేదించింది. ఎన్నికల సమయంలో అనుమతి లేకుండా జరిగిన ఈ ఆఫ్లైన్ కార్యక్రమం, గ్రామస్థులను ఆకర్షించడమే కాక, అధికారుల దృష్టిని కూడా తీసుకుంది. ఈ ఘటన గ్రామంలోని రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్విగ్నం చేసింది. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సత్యనారాయణ మరియు బోడెపుడి రాజా, డీజే యజమాని కలిసి ఈ చట్టవిరుద్ధ చర్యను నిర్వహించారు. ఎన్నికల నియమావళి ప్రకారం, రాత్రి సమయంలో డీజే వాడుకోవడం, ప్రచారానికి ఇది ఉపయోగపడటం తీవ్రమైన ఉల్లంఘనలుగా పరిగణించబడుతాయి. ఈ ముగ్గురు వ్యక్తులు గ్రామస్థుల మధ్య పాటలు, స్లోగన్‌లతో ఎన్నికల మద్దతును సేకరించడానికి ప్రయత్నించారు. ఇటువంటి చర్యలు ఎన్నికల ప్రక్రియను పక్షపాతపరచవచ్చని, ఇది గ్రామంలో ఇప్పటికే ఉన్న ఉద్వేగాలను మరింత పెంచవచ్చని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై వెంటనే చర్య తీసుకున్న సీఐ ఉస్మాన్ షరీఫ్, ముగ్గురిపై కూడా కేసు నమోదు చేయించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, డీజే పరికరాలు మరియు ప్రచార సామగ్రిని స్వీకరించారు. ఈ చర్యలు ఎన్నికల సమయంలో చట్ట పాలనను బలోపేతం చేయడానికి ఉదాహరణగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలోని ఇతర రాజకీయ నాయకులు కూడా ఈ ఘటనను తీవ్రంగా తీసుకుని, తమ పక్షాలు నియమాలు పాటిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, సీఐ ఉస్మాన్ షరీఫ్ అందరినీ హెచ్చరించారు——చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకుండా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి. ఇటువంటి ఉల్లంఘనలు ఎన్నికల ప్రక్రియను మురికిపెట్టవచ్చని, ప్రజల ప్రజ్ఞాపరతను పరీక్షించవచ్చని ఆయన తెలిపారు.

గ్రామస్థులు ఈ సందర్భంగా ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మరింత బలం చేకూర్చుకోవాలని, చట్టాలకు గౌరవం చూపాలని కోరారు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా ఇతర ప్రాంతాలకు హెచ్చరికగా మారి, ఎన్నికల ఉత్సవాన్ని మరింత శుద్ధిగా ముగించే అవకాశం ఉంది.

## అత్తాకోడల మధ్య రచ్చ.. చిన్నబీరవల్లి సర్పంచి పోరు హోలికలు!



ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని చిన్నబీరవల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆసక్తికరంగా మలుపు తిరిగాయి. సర్పంచి పదవికి అత్తాకోడలు పోటీ పడటంతో గ్రామవాసుల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి. గత ఎన్నికల్లోనూ రాజకీయ గొడవలు లేకపోయినా, ఈసారి కుటుంబ రాజకీయాలు ముందుకు వచ్చాయి. ఈ పోటీ గ్రామంలోని రాజకీయ చిత్రాన్ని మార్చిపెట్టే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న మధ్య, ప్రత్యేకంగా మహిళా అభ్యర్థుల మధ్య పోరు గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. కోడలు చంద్ర శ్రీలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగారు. ఆమె గతంలో భారత రాష్ట్ర సమితి (భారాస) నుంచి మండల పరిషత్ టెర్మినల్ కమిటీ (ఎంపీటీసీ) సభ్యురాలిగా గెలిచిన విజయవంతురాలు. ఈసారి కాంగ్రెస్‌కు దగ్గరయ్యి, గ్రామ అభివృద్ధికి కొత్త ఆకాంక్షలతో పోటీ పడుతున్నారు. ఆమె మద్దతుదారులు గ్రామంలోని యువతను ఆకర్షించడానికి ప్రచారాలు చేస్తున్నారు. ఈ పోటీ ఆమెకు కుటుంబ గౌరవాన్ని మరింత పెంచే అవకాశంగా మారింది.అయితే, అత్త చంద్ర సరిత రెబల్‌గా బరిలో నిలిచి, సవాలు విసిరారు. గతంలో సీపీఎం పార్టీ మద్దతుతో సర్పంచిగా గెలిచిన ఆమె, తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఈ మార్పు ఆమె రాజకీయ జీవితంలో కీలకమైనదిగా నిలిచింది. ప్రస్తుతం స్వతంత్రంగా పోటీ పడుతూ, గ్రామవాసుల అభివృద్ధి అవసరాలపై దృష్టి పెట్టారు. ఆమె అనుచరులు గ్రామంలోని వృద్ధులు, రైతుల మద్దతును సేకరిస్తున్నారు.




# కొనసాగుతున్న ఇండిగో విమానాల రద్దు.. శంషాబాద్‌కు రావాల్సిన 35 విమానాలు క్యాన్సల్

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా రెండో రోజూ సంస్థకు చెందిన విమానాలు పెద్ద సంఖ్యలో రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ సహా ఇతర పట్టణాలకు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాలను వీడుతున్నారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళ్లాల్సిన 19 విమానాలు, వివిధ విమానాశ్రయాల నుంచి ఆర్‌జీఐకి రావాల్సిన 21 విమానాలు రద్దయిన విషయం తెలిసిందే. గురువారం కూడా శంషాబాద్ నుంచి బయల్దేరాల్సిన 33 విమానాలను అధికారులు క్యాన్సల్ చేసింది. అదేవిధంగా హైదరాబాద్‌కు రావాల్సిన మరో 35 విమానాలు కూడా రద్దయ్యాయి. ఇక దేశవ్యాప్తంగా ఇండిగోకి చెందిన 170కి విమానాలు రద్దయినట్లు తెలుస్తున్నది. కాగా, ఇండిగో ప్రతిరోజూ 2200 విమానాలను నడుపుతున్నది. విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ విమానయాన సంస్థల అధికారులు, ఎయిర్‌పోర్టు అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కారించి విమానాలను సకాలంలో నడపాలని పలువురు కోరారు.



# జైషే మహిళా వింగ్‌లో పెరిగిన నియామకాల సంఖ్య.. రూ.500తో 40 నిమిషాల ఆన్‌లైన్ శిక్షణ

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఓ ఉగ్రవాద గ్రూప్‌ను తయారుచేస్తున్న విషయం తెలిసిందే. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. 'జమాతుల్-మునినాత్' పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించినట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాద సంస్థ మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 'జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానసిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.